ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ లార్డ్స్‌గ్రేస్ చర్చిలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న పాస్టర్ జార్జ్ కె అర్బట్, చర్చి నిర్వాహకులు, క్రైస్తవ సోదరులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 25 : కూకట్‌పల్లిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాలనీలు, బస్తీలలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసుకుని సంబురాలు చేసుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని లార్డ్స్‌గ్రేస్ చర్చి, ట్రినిటీ లూథరన్ చర్చి, బాలాజీనగర్, కూకట్‌పల్లి లలోని చర్చిలలో క్రైస్తవ సోదరులంతా కుటుంబ సమేతంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిలలో ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు చర్చిలకు వెళ్లి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజలు ఉన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలోని ట్రినిటీ లూథరన్ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలో క్రైస్తవులు

సెంట్రల్ చర్చిలో ..

మియాపూర్, డిసెంబర్ 25 : హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు కొనసాగాయి. నిర్మలమ్మ ఆధ్వర్యంలో కృపారాజ్ సువార్త సందేశాన్ని అందించారు. డాక్టర్ విప్పర్తి, రత్నమయ్య, జ్యాలీషామ్, శ్యామ్ బాబు, జిన్నీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో మౌలిక సదుపాయాల కోసం 20 వేలు అందజేత

కుత్బుల్లాపూర్,డిసెంబర్25: కొంపల్లి మున్సిపాలిటీ పరిధి 5, 3 వవార్డుకు సంబంధించిన చర్చిలో మౌలికవ

అబ్బాస్, యోసు, జాన్సన్, కుమార్ పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 25

మూసాపేట జనతానగర్‌లోని అపోస్టాలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్మిక విభాగం నాయకుడు రవి సింగ్, పాస్టర్ సురేశ్‌కుమార్, శాంసన్, వెంకటస్వామి, అబ్రహం, దేవదాస్, బీరప్పలు పాల్గొని ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో సంజు, డేవిడ్, రాహుల్,

చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

సతుల కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్‌గౌడ్ క్రిస్మస్ సందర్భంగా రూ.20 వేల విరాళాన్ని అందించారు. చర్చిలో ప్రార్థనలు చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, నాయకులు ఆదిరెడ్డి సురేందర్‌రెడ్డి, అంజిముదిరాజ్, షేక్ కదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో క్రిస్మస్ సంబురాలు అత్యంత ఘనంగా జరిగాయి. పలు చర్చీలలో నిర్వహించిన ప్రార్థనలు వేడుకలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ సోమవారం పాల్గొన్నారు.

– మియాపూర్, డిసెంబర్ 25

కొంపల్లి చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, నాయకులు

ఘనంగా కార్పొరేటర్ జగన్ పుట్టినరోజు

బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్, ఎమ్మెల్సీశంభీపూర్‌రాజుతో కార్పొరేటర్ జగన్

జగద్గిరిగుట్ట,డిసెంబర్25: జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజల సంక్షేమంకోసం కృషి చేస్తానని కార్పొరేటర్ జగన్ అన్నారు. మఖ్తాంనగర్‌లో ఆయన సోమవారం పుట్టిన రోజు వేడుకలు నిర్వహించుకున్నారు. నేతలు, స్థానికులు అభినందనలు తెలియజేయగా కేకు కోసి పంచారు. అనంతరంఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు తో కలసి బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్‌ను వెళ్లి కలవగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ , కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి,జైహింద్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

వాజ్‌పాయ్‌కి ఘన నివాళి

బాలాజీనగర్‌లో వాజ్‌పాయ్ జయంతిలో వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, శ్రీకర్‌రావు, వినోద్‌కుమార్ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 25 : భారతరత్న, దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లో జరిగిన వాజ్‌పాయ్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొని అటల్ బిహారీ వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్, సురేందర్, సోమశేఖర్, మనోహర్, డాకయ్య, మల్లేశ్, నాగరాజు, రాము, సంతోష్, మురళీకృష్ణ, ప్రేమ్‌కుమార్, సూరిబాబు, అర్జున్, యాదగిరి, సులోచన, లహరి తదితరులున్నారు.

వీరశైవ క్యాలెండర్ ఆవిష్కరణ

వీరశైవ క్యాలెండర్ ఆవిష్కరణలో నేతలు, సంఘం ప్రతినిధులు

జగద్గిరిగుట్ట, డిసెంబర్25: బసవేశ్వరుని బోధనలు అన్నికాలాలకు ఆదర్శనీయమని నేతలు అన్నారు. జగద్గిరిగుట్ట వీరశైవలింగాయత్ సమాజం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అతిథిగా హాజరైన కార్పొరేటర్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదానం, ప్రత్యేకపూజలు జరిపారు. శంకర్, మల్లిఖార్జున్, వీరేశం, బసవరాజు, విజయ్‌కుమార్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చర్చీలో వేడుకల్లో పాస్టర్లు

జాతీయ సాఫ్ట్‌బాల్ చాంప్ తెలంగాణ జట్టు

హైదరాబాద్, ఆట ప్రతినిధి డిసెంబర్ 25 : జాతీయ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను తెలంగాణ బాలికల జట్టు సొంతం చేసుకుంది. సోమవారం జరిగిన ఫైనల్స్‌లో తెలంగాణ జట్టు 8–0 స్కోర్ తేడాతో ఢిల్లీ జట్టు పై ఘన విజయం సాధించింది. తెలంగాణ జట్టును తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి కే.శోభన్ బాబు గౌడ్ అభినందించారు.

బండి రమేశ్‌కు అభినందనలు

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన బండి రమేశ్‌కు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 25

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్,డిసెంబర్25: సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజాసమస్యలను పరిష్కరించాలని సూచించారు.

తనను కలిసిన ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కౌన్సిలర్

దుండిగల్,డిసెంబర్25: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని గడీలమైసమ్మ ఆయలం ప్రాంగణంలో రాజుస్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆయ్యప్పస్వామి పడిపూజా మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ పాల్గొన్నారు. వేడుకల్లో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శామీర్‌పేట్ రంగయ్య, నేతలు మాదాసు నరేశ్, శ్రీశైలం, రమేశ్, భిక్షపతితో పాటు పలువురు ఆయ్యప్పమాలాదారులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

● కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువజన సంఘాలు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు సోమవారం శంభీపూర్‌కృష్ణను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

తెలంగాణ హాకీ అసోసియేషన్

నూతన ప్రధాన కార్యదర్శిగా సీఆర్.భీమ్‌సింగ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి డిసెంబర్ 25 : తెలంగాణ హాకీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కొండా విజయ్‌కుమార్ ఎంపికవగా ప్రధాన కార్యదర్శిగా సీఆర్.భీమ్‌సింగ్ ఎన్నికయ్యారు. తెలంగాణ హాకీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గోటూరు శ్రీనివాస్ గౌడ్, నిర్వాహక కార్యదర్శి పూజాశ్రీ, బీ.కుమార్, బి.వంశీ ప్రియ కోశాధికారిగా కల్యాణి సింగ్‌లు ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మహ్మద్ హుస్సేన్ ఖాన్, కే.పార్థసారథి, పి.ఈశ్వరమ్మ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.